TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 10 శనివారం అక్టోబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 145 తెలుగువారి పత్రిక..... మీ కోసం

సీఈసీ రాజీనామాకు పట్టు.. రాష్ట్రపతికి విపక్షాల ఫిర్యాదు



- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని విపక్షాల డిమాండ్
- పార్లమెంట్ నుంచి రాష్ట్రపతి భవన్ వరకు రాహుల్ గాంధీ భారీ ర్యాలీ
- 13 కోట్ల ఓట్లను తిరిగి చేర్చాలని రాష్ట్రపతికి వినతిపత్రం
- ఓటమిని జీర్ణించుకోలేకే విపక్షాల ఆరోపణలన్న బీజేపీ చీఫ్ నడ్డా
- జంతర్ మంతర్ వద్ద నిరసనల నేపథ్యంలో ఢిల్లీలో కట్టుదిట్టమైన భద్రత

అక్టోబర్ 09 (తెలంగాణ మంజీరా)

కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) పనితీరుపై ప్రతిపక్షాలు తమ పోరాటాన్ని తీవ్రతరం చేశాయి. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో 'ఇండియా' కూటమి ఎంపీలు, నాయకులు పార్లమెంట్ నుంచి రాష్ట్రపతి భవన్ వరకు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం 10 మంది సభ్యుల ప్రతినిధి బృందం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి వినతిపత్రం సమర్పించింది.సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్నది తమ ప్రధాన డిమాండ్ అని ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి. దీనితో పాటు, వివాదాస్పదంగా మారిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని,విజయ్ సీఎంగా అధికారం చేపట్టిన తర్వాత జరిగిన తొలి ఉప ఎన్నికలో ఆ పార్టీ ఘన విజయం సాధించింది. మధురాంతకం అసెంబ్లీ స్థానం నుంచి టీవీకే అభ్యర్థి మరగతం కుమారవేల్, ధారాపురం నుంచి టీవీకే అభ్యర్థి సత్యభామ గెలుపొందారు. తమిళనాడులో డీఎంకే రెండో స్థానంలో, అన్నాడీఎంకే మూడో స్థానంలో నిలిచారు. బెంగాల్‌లో రెండు అసెంబ్లీ సీట్లు గెలవడం, అసోంలో పార్లమెంట్ సీట్లో బీజేపీ విజయం దిశగా దూసుకుపోతుండటంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు.

మిగతా 2 లో

భారత రాజ్యాంగం కంటే ఎవరూ ఎక్కువ కాదు.. జ్ఞానేష్ కుమార్ తక్షణమే వైదొలగాలి

అక్టోబర్ 09 (తెలంగాణ మంజీరా)

భారత రాజ్యాంగం కంటే గొప్పది ఏదీ లేదని, ఈ దేశంలో ఏ ఒక్క పౌరుడి ఓటు హక్కునూ లాక్కునే అధికారం ఎవరికి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్(ఖు=) స్పష్టం చేశారు. వ్యవస్థల కంటే వ్యక్తులు ఎన్నడూ గొప్పవారు కారని, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన బాధ్యతల నుంచి వైదొలగాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దేశంఎందరో వ్యక్తులను చూసింది, ఎందరో వచ్చారు.. పోయారు. వాటన్నింటినీ తట్టుకుని భారతదేశం ఎంతో బలంగా నిలబడింది. సగర్వంగా ముందుకు సాగుతోంది.అలాంటిది వ్యవస్థలను పక్కనపెట్టి, ఒక్క వ్యక్తిని కాపాడటానికి ఇంతటి తాపత్రయం ఎందుకు? అని కేటీఆర్ నిలదీశారు. 140 కోట్ల మంది భారతీయుల ప్రాథమిక హక్కుల కంటే ఆ ఒక్క వ్యక్తి ఎలా గొప్పవాడయ్యాడని ఆయన సూటిగా ప్రశ్నించారు. దేశ మూల సిద్ధాంతాలను, ఆత్మను తుంగలో తొక్కుతూ సమాంతర వ్యవస్థలను నిర్మించాలని చూసే వారికి కాలం చెల్లిందని హెచ్చరించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియలో జరిగిన తీవ్ర అక్రమాలు, అవకతవకలపై భారత అత్యున్నత న్యాయస్థానం స్పందించాలని కోరారు. సుప్రీంకోర్టు ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించి, సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున కేటీఆర్ పునరుద్ఘాటించారు.

జీఓ 59పై మంత్రి పొంగులేటి ప్రకటన.. నెలలోగా దరఖాస్తులు క్లియర్

- జీఓ 59 పెండింగ్ దరఖాస్తులకు నెలలోగా పరిష్కారం
- సీఎం రేవంత్ రెడ్డి హామీ అమలులో భాగంగా
- దరఖాస్తుల పరిశీలనకు ఆదేశాలు జారీ చేశామన్న మంత్రి

అక్టోబర్ 09 (తెలంగాణ మంజీరా)



తెలంగాణలో జీఓ 59 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 500 చదరపు గజాల లోపు ఉన్న ప్లాట్లకు సంబంధించిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 22-ఏ సమస్యల పరిష్కార హామీ అమలులో ఇది మరో కీలక ముందడుగు అని అన్నారు.ఈ మేరకు పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం మెమో నెం. 48030 జారీ చేసిందని మంత్రి వివరిం చారు. "జీఓ 59 అమలు లో ఎలాంటి అక్ర మాలకు తావులేదు. నిబం ధనల ప్రకారమే నిర్ణ యాలు ఉంటాయి" అని ఆయన హామీ ఇచ్చారు. గతంలో జారీ చేసిన కన్వేయన్స్ డీడ్‌లపై కూడా సమగ్ర సమీక్ష నిర్వహిస్తామని పొంగులేటి వెల్లడించారు.సీఎం హామీ ఇచ్చిన 24 గంటల్లోనే 22-ఏ సమస్యలపై ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామని... 10 నుంచి 12 రకాల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. జీఓ 118, జీఓ 76లకు అనుగుణంగా స్పష్టమైన మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ వంటి సంస్థల నుంచి ముందస్తు అనుమతులు పొంది 22-ఏ జాబితాలో ఉన్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు కూడా అనుమతి ఇస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు.సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. జీఓ 118, జీఓ 76లకు అనుగుణంగా స్పష్టమైన మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ వంటి సంస్థల నుంచి ముందస్తు అనుమతులు పొంది 22-ఏ జాబితాలో ఉన్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు కూడా అనుమతి ఇస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు.

నోబెల్ శాంతి బహుమతి రాకపోవడంతో.. ట్రంప్ అసహనం

- నోబెల్ శాంతి పురస్కారం దక్కకపోవడంపై ట్రంప్ అసంతృప్తి
- విజేత నవీ పిళ్లైను విమర్శిస్తూ చేసిన పోస్టును రీషేర్
- దక్షిణాఫ్రికా న్యాయ నిపుణురాలు నవీ పిళ్లైకు 2026 శాంతి బహుమతి
- అంతర్జాతీయ నేరాలపై ఆమె పోరాటానికి గుర్తింపుగా పురస్కారం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నోబెల్ శాంతి బహుమతిని ఆశించి మరోసారి భంగపడ్డారు. తాను ఆశించిన 2026 నోబెల్ శాంతి పురస్కారం దక్కకపోవడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ ఏడాది విజేతగా నిలిచిన దక్షిణాఫ్రికా మానవ హక్కుల న్యాయ నిపుణురాలు నవీ పిళ్లైతో పాటు, అవార్డును ప్రకటించిన నార్వేజియన్ నోబెల్ కమిటీని విమర్శిస్తూ చేసిన ఒక పోస్టును ఆయన తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో రీషేర్ చేశారు.శుక్రవారం నోబెల్ శాంతి బహుమతి ప్రకటన వెలువడిన కొద్ది గంటలకే ట్రంప్ ఈ మేరకు స్పందించారు. తన మాజీ న్యాయవాది డేవిడ్ షోయెన్ చేసిన ఒక పోస్టును ఆయన పంచుకున్నారు. "ఐక్యరాజ్యసమితికి చెందిన నవీ పిళ్లైకు ఈ పురస్కారాన్ని అందజేయడం ద్వారా నోబెల్ కమిటీ కోలుకోలేని విధంగా అవమానానికి గురైంది.

ప్రజల విశ్వాసాన్ని ఈసీ కోల్పోతోంది

- అధికారంలో ఉన్నవారికి ఈసీ రక్షణ కవచం కాదన్న హరీశ్
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- అన్నిటికన్నా ప్రజాస్వామ్యం గొప్పదని వ్యాఖ్య

తమిళనాడులో టీవీకే విజయం.. బెంగాల్‌లో బీజేపీ విక్టరీ..

అక్టోబర్ 09 (తెలంగాణ మంజీరా)

వివిధ రాష్ట్రాల్లో అసెంబ్లీకి, పార్లమెంట్‌కు జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లోని రెండు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. తమిళనాడులో రెండు అసెంబ్లీ స్తానాలకు జరిగిన ఎన్నికల్లో టీవీకే విజయం సాధించింది. ఇక, పుదుచ్చేరిలోని తట్టంచవాడి అసెంబ్లీకి జరిగిన ఎన్నికలో ఏఐఎన్ఆర్‌సీ (ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్) అభ్యర్థి అశోక్ ఆనంద్ విజయం సాధించారు.అసోంలోని నాగోవ్ పార్లమెంట్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి విజయం దిశగా దూసుకెళ్తున్నారు. మొత్తం ఒక పార్లమెంట్ స్థానానికి, ఐదు అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ 6న ఉప ఎన్నిక జరిగింది. ఇందులో పశ్చిమ బెంగాల్‌లోని రెండు అసెంబ్లీ సీట్లను అధికార బీజేపీ దక్కించుకుంది. రెజినగర్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి శంఖారావ్ సర్కార్, నందిగ్రామ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి హసిరానీ రత్ విజయం సాధించారు. తమిళనాడులో కూడా రెండు అసెంబ్లీ స్తానాలకు జరిగిన ఎన్నికల్లో అధికార టీవీకే కూటమి పార్టీ అభ్యర్థులే గెలిచారు.

మిగతా 2 లో

భారత సంతతి మహిళ నవనీతం నావి పిళ్లైకు నోబెల్ శాంతి బహుమతి

తమిళనాడులో టీవీకే విజయం..
బెంగాల్‌లో బీజేపీ విక్టరీ..

మొదటిపేజీ తరువాయి

ప్రజలు తమకు వరుసగా మద్దతుగా నిలుస్తూ, తమను ఆశీర్వదిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో స్పందించారు. పశ్చిమ బెంగాల్‌లో, అసోంలో బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమి పాలనకు మద్దతుగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే, పుదుచ్చేరిలో కూడా ఎన్డీయే భాగస్వామి ఏఐఎన్ఆర్‌సీ గెలవడంపై హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ విజయంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా స్పందించారు. ప్రజలు ఇండియా బ్లాక్ కూటమిని మరోసారి తిప్పికొట్టారని అన్నారు.

నోబెల్ శాంతి బహుమతి రాకపోవడంతో..
ట్రంప్ అసహనం

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం నోబెల్ శాంతి బహుమతి ప్రకటన వెలువడిన కొద్ది గంటలకే ట్రంప్ ఈ మేరకు స్పందించారు. తన మాజీ న్యాయవాది డేవిడ్ షోయెన్ చేసిన ఒక పోస్టును ఆయన పంచుకున్నారు. "ఐక్యరాజ్యసమితికి చెందిన నవీ పిళ్ళైకు ఈ పురస్కారాన్ని అందజేయడం ద్వారా నోబెల్ కమిటీ కోలుకోలేని విధంగా అవమానానికి గురైంది. ఒకప్పుడు అత్యంత ప్రతిష్టాత్మకమైన నోబెల్ శాంతి బహుమతి విలువను ఇది తగ్గించింది" అని ఆ పోస్టులో పేర్కొన్నారు. నవీ పిళ్ళై అమెరికా, ఇజ్రాయెల్ దేశాలను తీవ్రంగా ద్వేషిస్తారని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ హమాస్‌కు అండగా నిలిచారని అందులో ఆరోపించారు. గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడిందని ఆమె నేతృత్వంలోని ఐరాస కమిషన్ నివేదించడాన్ని ఒక "ప్రహసనం"గా అభివర్ణించారు. అదే సమయంలో, అబ్రహాం ఒప్పందాలు, బందీల విడుదల, రష్యా-ఉక్రెయిన్ యుద్ధ నివారణకు ట్రంప్ చేసిన కృషిని కొనియాడుతూ, ఆయనకే నోబెల్ దక్కాలని ఆ పోస్టులో పేర్కొన్నారు. మరోవైపు, 2026 సంవత్సరానికి గాను నోబెల్ శాంతి బహుమతిని దక్షిణాఫ్రికాకు చెందిన 85 ఏళ్ల నవీ పిళ్ళైకు నార్వేజియన్ నోబెల్ కమిటీ ప్రకటించింది. యుద్ధ నేరాలు, మారణహోమాలు, మానవ హక్కుల ఉల్లంఘనలకు బాధ్యులైన వారిని గుర్తించి, చట్టానికి కట్టబెట్టడంలో ఆమె చేసిన సుదీర్ఘ పోరాటానికి ఈ గుర్తింపు దక్కినట్లు కమిటీ తెలిపింది. గతంలో ఆమె ఐరాస మానవ హక్కుల హైకమిషనర్‌గా, అంతర్జాతీయ న్యాయస్థానం న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ అవార్డు విషయం తెలిసే సమయానికి నవీ పిళ్ళై జర్మనీలోని న్యూరెంబర్గ్ కోర్టులో ఒక కార్యక్రమంలో ఉన్నారు. ఈ వార్త తెలియగానే ఆమె చమత్కరిస్తూ, "మీరు ఇంకాస్త గట్టిగా చప్పట్లు కొడితే, ఈ బహుమతిని నేను ట్రంప్‌తో పంచుకుంటా" అని వ్యాఖ్యానించడంతో అక్కడ నవ్వులు పూశాయి. ట్రంప్ చాలాకాలంగా నోబెల్ శాంతి బహుమతిని ఆశిస్తున్నారు. ఈ ఏడాది పాకిస్థాన్ ప్రధాని ఆయన పేరును నామినేట్ కూడా చేశారు.

భారత సంతతి మహిళ నవనీతం నావి పిళ్లైకు
నోబెల్ శాంతి బహుమతి

మొదటిపేజీ తరువాయి

అక్టోబర్ 09 (తెలంగాణ మంజీరా)

ఓస్లో: భారత సంతతి మహిళకు 2026 నోబెల్ శాంతి బహుమతి దక్కింది. ఈ యేటి నోబెల్ శాంతి బహుమతిని నవనీతం నావిపిళ్లై ( ) గెలుచుకున్నారు. ఓస్లోలోని నార్వేయన్ నోబెల్ కమిటీ ఈ అవార్డును ప్రకటించింది. శాంతి, అంతర్జాతీయ న్యాయ స్థాపన కోసం ఆమె తీవ్రంగా కృషి చేసినట్లు నోబెల్ కమిటీ తన ప్రకటనలో పేర్కొన్నది. ఐక్యరాజ్యసమితి మానవహక్కుల సమితి హై కమీషనర్‌గా 2008లో నావి పిళ్లై నియమితులయ్యారు. 2008, సెప్టెంబర్ ఒకటో తేదీన ఆమె ఆ పోస్టును స్వీకరించారు. సమగ్రమైన ప్రపంచ న్యాయం కోసం ఆమె పోరాటం చేశారు. యుద్ధ నేరాలు, మానవాళిపై నేరాలు, ఊచకోత లాంటి కేసుల్లో కచ్చితంగా ప్రాసిక్యూషన్ అమలు చేశారు.

ప్రజల విశ్వాసాన్ని ఈసీ కోల్పోతోంది

మొదటిపేజీ తరువాయి

అక్టోబర్ 09 (తెలంగాణ మంజీరా)

భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికల సంఘం (ఈసీ) వెన్నెముక వంటిదని, అది అధికారంలో ఉన్నవారికి రక్షణ కవచంలా మారకూడదని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం పనితీరు, నియామకాలపై వస్తున్న ప్రశ్నలతో రాజ్యాంగ పునాదులు బలహీనపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితా సవరణలో (సర్) భాగంగా పెద్ద ఎత్తున ఓట్లను తొలగించడం వల్లే ఈసీపై ప్రజలకు నమ్మకం పోతోందన్నారు. "ప్రజాస్వామ్యం అన్నింటికన్నా గొప్పది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడంలో విఫలమైతే, అందుకు బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలి" అని హరీశ్ రావు స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 324, 325, 326 ప్రకారం స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలు జరగాలని గుర్తుచేశారు..

సీఈసీ రాజీనామాకు పట్టు..
రాష్ట్రపతికి విపక్షాల ఫిర్యాదు

మొదటిపేజీ తరువాయి

ముసాయిదా జాబితాల నుంచి అన్యాయంగా తొలగించిన 13 కోట్ల మంది ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని వారు రాష్ట్రపతిని కోరారు. ఈ మేరకు 16 పార్టీలకు చెందిన నేతలు సంతకాలు చేసిన మెమొరాండంను ఆమెకు అందజేశారు. ర్యాలీ సందర్భంగా విపక్ష నేతలు కర్తవ్య పథ్‌పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. 'ఓట్ చోరీ' జరిగిందని, ఈసీ-బీజేపీ కుమ్మక్కయ్యాయని ఆరోపిస్తూ నినాదాలు చేశారు. "జ్ఞానేశ్, ఇట్స్ డన్ బ్రో!" వంటి ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, "జ్ఞానేశ్ కుమార్ తీసుకున్న నిర్ణయాల వల్ల దేశంలో ఆందోళనకర వాతావరణం నెలకొంది. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్రపతిని కలిసి వాస్తవాలను వివరిస్తున్నాం" అని పేర్కొన్నారు. దేశంలో నెలకొన్న అక్రమ వ్యవస్థకు జ్ఞానేశ్ కుమార్ కవచంలా నిలుస్తున్నారని ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా విమర్శించారు. మరోవైపు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా పోరాడి విద్యాశాఖ మంత్రి రాజీనామాకు కారణమైన 'కాక్రోచ్ జనతా పార్టీ', శనివారం జంతర్ మంతర్ వద్ద నిరసనకు పిలుపునిచ్చింది. దీంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. జంతర్ మంతర్ పరిసరాల్లో 4 కిలోమీటర్ల పరిధిలో వేలాది మంది పోలీసులను మోహరించడంతో పాటు, శుక్రవారం రాత్రి నుంచి 24 గంటల పాటు ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. విపక్షాల ఆందోళనలపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తీవ్రంగా స్పందించారు. వరుస ఓటములను జీర్ణించుకోలేకే ఇండియా కూటమి రాజ్యాంగబద్ధ వ్యవస్థలపై నిందలు వేస్తోందని ఆయన విమర్శించారు. "ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజలకున్న విశ్వాసానికి ఇటీవలి ఉప ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ఆత్మపరిశీలన చేసుకోకుండా ఆరోపణలు చేయడం వారి రాజకీయ నైరాశ్యాన్ని బయటపెడుతోంది" అని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

బిజెపి,బీఆర్ఎస్ లకు ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు

- లిప్రజల బాగోగులు మరిచి ఉనికి కోసం డ్రామాలు- లిఅనంతుల రమేష్ అధికారప్రతినిధి

కరీంనగర్ తెలంగాణ మంజీరా

పదేళ్లు అధికారంలో ఉండి అడ్డగోలు అవినీతికి పాల్పడి ప్రతిపక్ష పాత్ర నిర్వహించకుండా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్.. మరియు నగర మేయర్ పీఠము కైవాసం చేసుకుని ఎనిమిది నెలలు గడుస్తున్న అభివృద్ధి పట్టని బిజెపి పార్టీల వైఖరితో నగర ప్రజలు అసహ్యించుకుంటున్నారని రానున్న రోజుల్లో ఆ రెండు పార్టీలకు ప్రజల చేతిలో చిత్కారం తప్పదని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అనంతుల రమేష్ హెచ్చరించారు.. శుక్రవారం తీగలగుట్టపల్లి 3 వడివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఆయన విలేకరులతో మాట్లాడారుఈ సందర్భంగా ఎల్ నీనోతో వర్షా బావ పరిస్థితుల వలన నీటి ఎద్దడి కరువు పరిస్థితులు కరెంటు కోతలు తదితర సమస్యలతో ప్రజలు ఉంటే బాధ్యతాయుతమైన ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ బిజెపి పార్టీలు ప్రభుత్వానికి సూచనలు సలహాలు ఇస్తూ ప్రజలకు అండగా ఉండాల్సింది పోయి అధికారకాంక్షతో నిత్యం రాజకీయం చేయడం రెండు పార్టీలకు చెల్లిందని విమర్శించారు.. 8 నెలల క్రితం కార్పొరేషన్ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి వైఖరిని నగర ప్రజలు కొద్దిరోజుల్లోనే గమనించారని రెండు పార్టీల నేతల చీకటి ఒప్పందాలు పదవుల పంపకాలు తెలియనవి కాదని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తమ ఉనికి కోసం ఆడే డ్రామాలకు ఇకనైనా తెరదించాలని డిమాండ్ చేశారు.. డంపు యార్డుతో నగర ప్రజలు అనేక అవస్థలు పాలవుతున్నారని , రైల్వే ఓవర్ బ్రిడ్జి నత్తనడక పనుల వలన నాలుగేళ్లుగా ప్రజలు నరకయాతనపడుతున్నారని ఎల్ నీనో ప్రభావం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి తీవ్ర నీటి ఎద్దడి మొదలైందని ఇలాంటి ఎన్నో సమస్యలతో ప్రజలు సతమతమవుతుంటే బిజెపి నిత్యం రాజకీయ రగడతో అనవసర అల్లర్లకు ఆజ్యం పోయడం సిగ్గుచేటని అన్నారు.. పట్టణంలో అభివృద్ధికి సహకరించకుండాబిజెపి,బీఆర్ఎస్ పార్టీలు పోటాపోటీ విమర్శలు చేసుకోవడం అభివృద్ధిని విస్మరించడం నగర ప్రజలు గమనిస్తున్నారని.. ఇకనైనా బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు తీరు లని హితవు పలికారు.. ప్రశాంత వాతావరణంలో ఉన్న కరీంనగర్ పట్టణాన్ని అశాంతికి నిలయంగా మారుస్తున్న తీరును ప్రజలు పసిగట్టి రెండు పార్టీలను నిలదీయాలని కోరారు... బాధ్యతాయుతమైన

ప్రతిపక్ష పార్టీలుగా బిఆర్ఎస్ బిజెపిలు ప్రభుత్వానికి తగు సూచనలు సలహాలు చేస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాల్సింది పోయిరానున్న ఎన్నికల్లో ఎలా లబ్ధి పొందాలని... ప్రజల దృష్టిని మళ్లించాలని ద్యావ తప్ప మరోటి లేదని అన్నారు.. పథకం ప్రకారమే మేయర్ పీఠం బిజెపికి కట్టబెట్టిన బిఆర్ఎస్ పార్టీ బిజెపిని విమర్శించడం, బిఆర్ఎస్ అండతోని నగరపాలక సంస్థపై జెండా ఎగురవేసిన బిజెపి 8 నెలలుగా చేసింది శూన్యమని స్పష్టం చేశారు..మూల క్రిష్ణారెడ్డి,కూన దామోదర్, మెతుకు కాంతయ్య లు పాల్గొన్నారు

టిఆర్ఎస్ నేత సోహన్ సింగ్ మున్సిపల్ కార్పొరేషన్ పై విమర్శలు సరికాదు..

బీజేపీ మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్

కరీంనగర్ తెలంగాణ మంజీరా

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌పై బీఆర్ఎస్ నేత సోహన్‌సింగ్ చేసిన విమర్శలు, వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం డి ముజీబ్ తెలిపారు. బతుకమ్మ, విజయదశమి ఏర్పాట్లు, తాగునీటి పైప్‌లైన్ లీకేజీలు, వీధి దీపాల సమస్యలపై సోహన్ సింగ్ మున్సిపల్ యంత్రాంగాన్ని విమర్శించడం సరికాదన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగిరిన తర్వాత , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సహాయ సహకారాలతో , మేయర్ కోలగాని శ్రీనివాస్ సారధ్యంలో నగరంలో అభివృద్ధి పనులను వేగవంతం గా కొనసాగుతున్నాయని తెలిపారు. నగర ప్రజలకు, ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు అభివృద్ధి పనులు జరుగుతున్న , రాజకీయ ఉనికి కోసం సోహన్ సింగ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ముఖ్యంగా రాబోయే పండుగ ఏర్పాట్లలో మున్సిపల్ కార్పొరేషన్ విఫలమైందన్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు., బతుకమ్మ ,దసరా పండుగల కోసం మున్సిపల్ దాదాపు మూడు కోట్లు వెచ్చించి, నగరానికి పండుగ శోభ తెచ్చే పనులు కొనసాగుతున్నాయని, ఆ విధంగా మున్సిపల్ యంత్రాంగం కూడా పకడ్బందీ చర్యలు తీసుకుందన్నారు. ప్రతి విషయాన్ని రాజకీయ కోణంలో చూడడం సరికాదని , సోహన్ సింగ్ ఇకనైనా తన పద్ధతి మార్చుకొని, విమర్శలకు బదులు గా నగరాభివృద్ధికి తగిన సూచనలు, సలహాలు ఇస్తే స్వీకరిస్తామని ముజీబ్ తెలిపారు.

బీఆర్ఎస్ నేతల తీరుపై కరీంనగర్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ తీవ్ర ఆగ్రహం!

కరీంనగర్ తెలంగాణ మంజీరా

పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు సర్వస్వం గులాబీమయం చేసుకున్న బీఆర్ఎస్ నేతలకు... ఇప్పుడు కాషాయ రంగును చూస్తే ఎందుకు కడుపుమంట వస్తోందని కరీంనగర్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకుల ద్వంద్వ వైఖరిని ఎత్తిచూపుతూ ఆయన ఒక ప్రకటనలో తీవ్రంగా మండిపడ్డారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని ఏలిన బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ భవనాలు, పథకాలు, రోడ్లు, చివరికి ప్రతి ప్రభుత్వ చిహ్నాన్ని గులాబీ రంగుతో నింపేసినప్పుడు లేని తప్పు... ఇప్పుడు కాషాయ రంగు కనిపిస్తేనే ఎందుకు వస్తోందని నిలదీశారు. ప్రజలు ఎవరి నమ్మకాల ప్రకారం వారు రంగులను వాడుకుంటే, దానికి కూడా రాజకీయ రంగు పులిమి బీఆర్ఎస్ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్ల అహంకార పాలనలో రంగుల రాజకీయాలు చేసిన ఆ పార్టీ నేతలకు, ఇప్పుడు ప్రజల్లో వస్తున్న మార్పును, ఆధ్యాత్మిక భావాలను చూసి ఓర్వలేకనే ఇటువంటి విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. "పదేళ్లు రాష్ట్రాన్ని గులాబీ మయం చేసినప్పుడు లేని అభ్యంతరం, ఇప్పుడు కిసాన్ నగర్ లోని జమ్మి గద్దె వద్ద కాషాయ రంగు కనిపిస్తేనే బీఆర్ఎస్ నాయకులకు, ఇక్కడి నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్ కు ఎందుకు వణుకు పుడుతుందని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నేతల కడుపుమంటకు కారణం కాలం చెల్లిన వారి రాజకీయ భయమే అని ఇకనైనా సంకుచిత రాజకీయాలు మానుకుని, ప్రజల మనసులను గెలుచుకునే మార్గం చూసుకోవాలని ఆయన బీఆర్ఎస్ నాయతత్వానికి హితవు పలికారు.



బతుకమ్మ ఏర్పాట్లపై భగ్గుమన్న బీ ఆర్ ఎస్.....

నగరపాలక సంస్థ ముట్టడికి యత్నం.. పోలీసులతో తోపులాట -చల్లా హరిశంకర్ ఆధ్వర్యంలో ఆందోళన.. పలువురికి గాయాలు.. కార్యకర్తల అరెస్టు

కరీంనగర్: తెలంగాణ మంజీరా

బతుకమ్మ పండుగ ఏర్పాట్లలో నగరపాలక సంస్థ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయ ముట్టడికి యత్నించాయి. బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి, నగరపాలక సంస్థ అధికారులకు, పాలకవర్గానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తోపులాట చోటుచేసుకోవడంతో పలువురు కిందపడి గాయాలపాలయ్యారు. అనంతరం పోలీసులు బీఆర్ఎస్ శ్రేణులను అరెస్టు చేసి పోలీస్ ట్రైనింగ్ కాలేజీకి తరలించారు. పండుగల నిర్వహణలో నిర్లక్ష్యమెందుకు? ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ, దసరా, ఉగాది తదితర పండుగలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేసేదని పేర్కొన్నారు. పండుగలకు నెల రోజుల ముందే అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి ప్రజలు, ముఖ్యంగా మహిళలు, ఆడపడుచులు సంతోషంగా వేడుకల్లో పాల్గొనేలా చర్యలు తీసుకునేవారని గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పండుగల నిర్వహణపై నిర్లక్ష్యం కనిపిస్తోందని విమర్శించారు. ముందస్తు ప్రణాళిక ఏదీ? జనవరిలోనే విడుదలయ్యే క్యాలెండర్‌లో బతుకమ్మ, దసరా, రంజాన్, ఇతర పండుగల తేదీలు స్పష్టంగా ఉంటాయని, అలాంటప్పుడు ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. పండుగ సమీపించిన తర్వాత టెండర్లు నిర్వహించడం వల్ల ఏర్పాట్లలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. బతుకమ్మ పండుగ ప్రారంభమయ్యే సమయానికి కూడా అవసరమైన ఏర్పాట్లు పూర్తి కాకపోవడం నగరపాలక సంస్థ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. చీకట్లో బతుకమ్మ ఆడాలా? తెలంగాణ ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగకు నగరంలో సరైన ఏర్పాట్లు లేకపోవడంపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని వీధి దీపాలు సరిగా వెలగకపోతే మహిళలు చీకట్లోనే బతుకమ్మ వేడుకలు జరుపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో

పనిచేయని వీధి దీపాలను వెంటనే మరమ్మతు చేసి, అవసరమైన చోట కొత్త లైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హిందువుల పండుగల నిర్వహణలో నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని ప్రశ్నించిన నేతలు.. బతుకమ్మ, దసరా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. పండుగల నిర్వహణలో కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కలెక్టర్ చొరవ తీసుకోవాలికరీంనగర్ నగరపాలక సంస్థ అధికారులపై ప్రజలకు నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి మూడు రోజుల్లోగా పండుగ ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశాయి. వీధి దీపాలు, పారిశుద్ధ్యం, పండుగ నిర్వహణకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలను వెంటనే సిద్ధం చేయాలని కోరాయి. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బతుకమ్మ, దసరా పండుగలను ఆనందంగా జరుపుకునేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశాయి. పండుగ ఏర్పాట్లలో నిర్లక్ష్యం కొనసాగితే ప్రజాప్రతినిధులు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ప్రజల పండుగలను రాజకీయాలకు అతీతంగా ఘనంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు నగరపాలక సంస్థపై ఉందని పేర్కొన్నారు.....ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ , మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ , కార్పొరేటర్‌లు గుగ్గిళ్ల జయశ్రీ , జమ్మూ , యూసుఫ్, నలువాల రవీందర్ , గాదె రూపా శ్రీనివాస్ , ప్రదీప్ యాదవ్ , మాజీ కార్పొరేటర్ లు గందె మాదవీ మహేష్, జంగిలి ఇలెందర్ యాదవ్ , ఎడ్ల సరిత అశోక్ , సోనూ సింగ్, కర్ర సూర్య శేఖర్ , గంటల రేణుక , తదితరులు పాల్గొన్నారు పేర్కొన్నారు.....ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ , మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ , కార్పొరేటర్‌లు గుగ్గిళ్ల జయశ్రీ , జమ్మూ , యూసుఫ్, నలువాల రవీందర్ , గాదె రూపా శ్రీనివాస్ , ప్రదీప్ యాదవ్ , మాజీ కార్పొరేటర్ లు గందె మాదవీ మహేష్, జంగిలి ఇలెందర్ యాదవ్ , ఎడ్ల సరిత అశోక్ , సోనూ సింగ్, కర్ర సూర్య శేఖర్ , గంటల రేణుక , తదితరులు పాల్గొన్నారు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పౌర మెడికల్ ఒకేషనల్ కళాశాల విద్యాసంస్థల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ: డైరెక్టర్ బి భార్గవి ధర సింగ్

సంగారెడ్డి, అక్టోబర్ :

రాజీవ్ పార్క్ దగ్గర అంబేద్కర్ ఒకేషనల్ కాలేజ్ విద్యాసంస్థల్లో ఫౌండర్ అండ్ చైర్మన్ సింగ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థినులు, విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు, ఆటపాటలతో విద్యాసంస్థ ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో నింపారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ ధారా సింగ్ మాట్లాడుతూ, బతుకమ్మ తెలంగాణ సంస్కృతి,ఎ

సంప్రదాయాలు, ప్రకృతి ప్రేమ, మహిళల ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. భావితరాలకు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని అందించడంలో ఇటువంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. డైరెక్టర్ ధర సింగ్ మాట్లాడుతూ, స్థానిక పూలతో బతుకమ్మను రూపొందించడం ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని చాటిచెబుతుందని, పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల యాజమాన్యం, అకడమిక్ కౌన్సిలర్లు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. వేడుకలు ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.

సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ: డైరెక్టర్ ఈదర విజయ్ రెడ్డి

సంగారెడ్డి తెలంగాణ మంజీరా న్యూస్

శాంతినగర్‌లోని సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల్లో ఫౌండర్ అండ్ చైర్మన్ డా. ఈదర సొలొమన్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వ

హించారు. పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థినులు, విద్యార్థులు, అధ్యాపకులు, ఉపా ధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు, ఆట పాటలతో విద్యాసంస్థ ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో నింపారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ ఈదర విజయ్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి ప్రేమ, మహిళల ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. భావితరాలకు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని అందించడంలో ఇటువంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రిన్సిపాల్ ఈదర అరుణ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక పూలతో బతుకమ్మను రూపొందించడం ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని చాటిచెబుతుందని, పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల యాజమాన్యం, అకడమిక్ కౌన్సిలర్లు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. వేడుకలు ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.

ఎన్ హెచ్ 65 రోడ్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్..

సంగారెడ్డి-- తెలంగాణ మంజీర న్యూస్.

మదీనగూడ మార్గంలో చీఎ-65 రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్‌రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేసి, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా సురక్షిత ప్రయాణానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు.లిసంగారెడ్డి చౌరస్తా నుంచి మదీనగూడ వరకు జరుగుతున్న జాతీయ రహదారి--65 రోడ్డు విస్తరణ పనులను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు.ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ పనుల పురోగతిపై ఆర్‌డబీ ఇంజినీర్లు, సంబంధిత కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. పనులు పూర్తికావడంలో జరుగుతున్న జాప్యానికి గల కారణాలను తెలుసుకుని, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. రోడ్డు విస్తరణ పనుల ఆలస్యం కారణంగా ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్న సమయంలో రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదాలకు తావులేకుండా తగిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు చేపట్టాలని ఎస్పీ సూచించారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ మార్గాలు, సూచిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ విజిటింగ్ లో ఎస్పీ గారి వెంబడి జిన్నారం డీఎస్పీ ప్రభాకర్, ఇస్నాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, ఆర్‌డబీ ఇంజినీర్లు, సంబంధిత రోడ్డు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఆటపాటలతో సందడి చేసిన విద్యార్థులు..

విద్యతో పాటు సంస్కృతికి ప్రాధాన్యం

సంగారెడ్డి జిల్లా, తెలంగాణ మంజీరా సంగారెడ్డి

రాజంపేట ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో సందడి చేస్తూ ఉత్సవాలను ఆహ్లాదకరంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పాయి.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధనతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం కల్పిస్తున్న నేపథ్యంలో బతుకమ్మ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థుల భాగస్వామ్యంతో బతుకమ్మ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు ఐక్యత, సృజనాత్మకతను ప్రోత్సహిస్తాయని ఈ వేడుకలు చాటిచెప్పాయి.

సంగారెడ్డి పట్టణం లోని అక్రమ నిర్మాణం ఆపండి

తెలంగాణ మంజీరా న్యూస్

లే అవుట్ లోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం తొలగించి భూమి కాపాడాలని జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు సంగారెడ్డి పట్టణం లో రాజంపేట గాలి పోచమ్మ ఆలయం వద్ద ఉన్న సర్వే నెంబర్ 374 లోని ఇందిరా కాలని లే అవుట్ నెంబర్ 282/79 దాదాపు 14 గుంటల భూమి పట్టా భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని కబ్జాకు పాల్పడి రాత్రికి రాత్రి నిర్మాణం చేస్తున్నారని ఇట్టి అక్రమ నిర్మాణం పై తహసీల్దార్ సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ లకి ఫిర్యాదు చేసిన అక్రమ నిర్మాణం ఆపడం లేదని వెంటనే అక్రమ నిర్మాణం తొలగించి ప్రభుత్వ లే అవుట్ లోని భూమిని కాపాడాలి ని కోరుతూ సంగారెడ్డి మున్సిపల్ మాజీ కౌన్సిల్లర్ దిడ్డి విట్టల్, అల్లూరి లక్ష్మణ్, రాజంపేట వాసులు భూపాల్, పూజారి ప్రభాకర్ ఇందిరా కాలనీ వాసులు షాకీర్, మున్వ్వార్, శ్రీధర్ తదితరులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది

రాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై

టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ పర్యవేక్షణ

తెలంగాణ మంజీర న్యూస్. అక్టోబర్ 9

రాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్ణాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్ శుక్రవారం జిల్లాలో పర్యటించారు. గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ లో నేరుగా రైతులతో మాట్లాడారు . విద్యుత్ సరఫరా సమయంలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. సమస్యలను క్షేత్రస్థాయిలోనే త్వరితగతిన గుర్తించి పరిష్కరించే విధంగా పనిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట్ల ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పరిశీలించడం, ఫీడర్లపై లోడ్ పరిస్థితిని పర్యవేక్షించడం వంటి చర్యల ద్వారా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు.వినియోగదారులకు నాణ్యమైనవిద్యుత్ సరఫరా అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని సీఎండీ పేర్కొన్నారు. ముఖ్యంగా వోల్టేజ్ సంబంధిత సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని, అవసరమైన సాంకేతిక చర్యలను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గంభీరావుపేట, నేరెళ్ల ప్రాంతాల్లో నిర్మించబోయే 132 కేవీ సబ్‌స్టేషన్ల పనుల పురోగతిని కూడా సంబంధిత అధికారులతో పరిశీలించారు. 220 కేవీ సిరిసిల్ల సబ్‌స్టేషన్‌లో నూతన రెండు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం 160 ఎంవీఏకి పెంపు అలాగే 132 కెవి నిమ్మపల్లి సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ 31.5 ఎంవీఏకి సామర్థ్యం పెంపు, 132 కెవి చిప్పపల్లి లో 31.5 అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్, 132 కెవి మల్లారం లో 50 ఎంవీఏ అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ పనులను పర్యవేక్షించారు. అలాగే సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల్లో నూతనంగా నిర్మిస్తున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ల ఈ క్రింది ప్రాంతాలలో నిర్మిస్తున్నామని తెలిపారు. అవి సుభాష్‌నగర్, నూకలమర్రి, మర్రిమడ్ల, లింగంపేట, వెనుగల్, వేములవాడ ఆలయం, నర్సింగాపూర్, పాపయ్యపల్లి,కలెక్టర్ బైపాస్ రోడ్, మనువాడ, మద్దిమల్ల , మల్లారెడ్డి పేట, కనగర్తి , దాచారం , బండలింగంపల్లి , పదిరా , వెల్జీపూర్ అని వివరించారు. అదనపు విద్యుత్ సామర్థ్యం కల్పించేందుకు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు చేపట్టిన నూతన ఈహెచ్‌టీ (జుసు) లైన్ల నిర్మాణ పనుల పురోగతిని కూడా పరిశీలించారు. ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఏర్పాటుకు ఈ క్రింది సబ్‌స్టేషన్లకు ఈహెచ్‌టీ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. అవి : 132/33 కేవీ ఎల్లారెడ్డిపేట, 132/33 కేవీ చిప్పలపల్లి సబ్‌స్టేషన్లకు 220/132 కేవీ సిరిసిల్ల సబ్‌స్టేషన్ నుంచి ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించేందుకు పనులు చేపట్టడం.లి రుద్రంగి వద్ద నూతన సబ్‌స్టేషన్ నిర్మాణం, రుద్రంగి మండల, గ్రామ పరిధిలో అనుసంధాన విద్యుత్ లైన్లతో సహా 132/33 కేవీ నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం.

బండి సంజయ్ భవానీ దీక్ష షురూ..

11 రోజులపాటు దీక్షలో కొనసాగనున్న కేంద్ర మంత్రి

దసరా వరకు ఆలయంలో అమ్మవారి సేవలోనే తరించనున్న బండి సంజయ్

భవానీ మలాధారణ భక్తులతో సందడిగా మారిని మహాశక్తి ఆలయం

ఎల్లుండి నుండి ఆలయంలో అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు ఆరంభం

ఆలయంలోనే ఉంటూ నవరాత్రి ఉత్సవాలను స్వయంగా పర్యవేక్షిస్తున్న కేంద్ర మంత్రి

కరీంనగర్ తెలంగాణ మంజీరా

ఽంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ భవానీ దీక్ష చేపట్టారు.స కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య మాలాధారణ గావించి ఎర్రని వస్త్రాలు ధరించి అమ్మవారి దీక్ష చేపట్టారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు నుండి 11 రోజుల పాటు బండి సంజయ్ దీక్షలో కొనసాగనున్నారు. ఈ 11 రోజులు పూర్తిగా ఆలయంలోనే ఉంటూ అమ్మవారి సేవలో తరించనున్నారు. వివిధ సమస్యల నిమిత్తం కేంద్ర మంత్రిని కలిసేందుకు వచ్చే వారందరినీ ఆలయ ఆవరణలోనే కలుసుకుంటారు. అందుకోసం ప్రత్యేకంగా ఒక టెంట్ ఏర్పాటు చేశారు. మరోవైపు దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ మహాశక్తి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఆలయ పరిసరాలన్నింటినీ దీప కాంతులతో నింపేశారు. ఆలయ ఆవరణలో ప్రత్యేక నిర్వహించనున్న ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈనెల 11 నుండి మహాశక్తి అమ్మవారు రోజుకో పూజ అందుకోనున్నారు. భారీ ఏర్పాట్ల నేపత్యంలో ఉమ్మడి కరీంనగర్ సహా వివిధ జిల్లాల ప్రజల అడుగులన్నీ కరీంనగర్ లోని "మహాశక్తి అమ్మవారి ఆలయం"వైపే పడుతున్నాయి. ఈరోజు శుక్రవారం కావడంతో భవానీ దీక్షాధారులు, భక్తులతో శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయం సందడిగా మారింది.

దసరా నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో కర్త, కర్మ, క్రియలా అన్నీ తానై వ్యవహరిస్తూ భక్తులకు ఏ చిన్న ఇబ్బంది లేకుండా అమ్మవార్లను ప్రశాంతమైన వాతావరణంలో మనస్ఫూర్తిగా దర్శించుకునేలా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సకల సౌకర్యాలు కల్పించారు. అంతే కాకుండా భవానీ మాలాధారణ చేసిన దీక్షాపరులకు భోజన, పూజా వసతులను కల్పించారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లను దర్శించుకునే భక్తులందరికీ ఉచితంగా ప్రసాదాలను అందజేయనున్నారు. భవానీ మాలాధారులుసహా అమ్మవారిని దర్శించుకునే ప్రతి ఒక్కరికీ అల్పాహారంతోపాటు మధ్యాహ్న భోజన సౌకర్యాలను కల్పిస్తున్నారు. ప్రతిరోజు 5 నుండి 10 వేల మంది భక్తులకు భోజన, అల్పాహారాలను అందజేసేలా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. 16 ఏళ్ల క్రితం శ్రీమహాశక్తి ఆలయం ప్రతిష్టించారు. తొలిరోజుల్లో బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులతోపాలు కొద్ది మంది మాత్రమే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భవానీ మాలను ధరించి దీక్ష తీసుకునే వారు. ఈ 16 ఏళ్లలో ఊహించని రీతిలో భవానీ దీక్షాపరుల సంఖ్య ఎక్కువైంది. గత రెండేళ్లలో దుర్గామాల వేసుకునే యువకుల సంఖ్య వేలల్లో ఉంది. అమ్మవారికి ఇష్టమైన ఎరుపు రంగు వస్త్రాలతో దీక్ష ధరించి అమ్మవారిని కొలుస్తున్నారు. దుర్గామాత దీక్షాపరులతో ఈ పుణ్యక్షేత్రం దసరా నవరాత్రి ఉత్సవాల్లో సందడిగా మారబోతోంది. 108 రోజుల దీక్ష... మండల దీక్ష... నవరాత్రి దీక్ష... ఎన్ని రోజులు దీక్ష చేసినా లక్ష్యం ఒక్కటే... "అమ్మవారి ఆశీస్సులు పొందాలి... అమ్మను నమ్ముకుని ముందుకు సాగాలి." అన్నదే భక్తుల సంకల్పంగా మారింది.

బతుకమ్మ, దేవీ నవరాత్రులు

ప్రశాంతంగా జరుపుకోవాలి..

మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి

పెన్ పహాడ్ అక్టోబర్ 9 తెలంగాణ మంజీరా

మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడు చులందరికీ మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం పితృ అమావాస్యతో ప్రారంభ మయ్యే బతుకమ్మ ఉత్సవాలతో పాటు ఆదివారం నుంచి ప్రారంభమయ్యే దేవి శర న్నవరాత్రోత్సవాలు ఐక్యతతో, ప్రశాంత వాతా వరణం లో జరుపుకోవాలని సూచించారు. ఎక్కడా లేనివిదంగా ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ తెలంగాణ ఉద్యమంతో ఖండాంతరాలకు విస్తరించిందని తెలిపారు. పోరాడి సాధించిన తెలంగాణలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపునిచ్చి అధికా రికంగా నిర్వహింకునేలా చేసిన ఘనత ఆనాటి మన ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కు తుందన్నారు. ఆనాటి నుంచే బతుకమ్మ పర్వదినాన్ని అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. ఎంగిలి పువ్వు తో ప్రారంభమయ్యే బతుకమ్మ, దేవీ నవరాత్రుల పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ ఆయన బతుకమ్మ, దేవీ శరన్నవరాత్రోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

రాహుల్ గాంధీ కి మద్దతుగా సంగారెడ్డి లో జగ్గారెడ్డి

'సేవ్ అవర్ ఓట్స్'

జగ్గారెడ్డి ఆధ్వర్యం లో సంగారెడ్డిలో బ్యాలెట్ బాక్స్ ఉద్యమం

ఓటర్ల పేర్లు, బూత్ నంబర్లు, సందేశాలతో బ్యాలెట్ బాక్స్‌లో వినతులు.. ఓటు హక్కు పరిరక్షణ పోరాటానికి సంఘీభావం

ఓట్ చోరీకి పాల్పడుతున్న కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

రాహుల్ గాంధీ ని ఇదే విషయం లో రాష్ట్రపతి ని కలిశారు, ఆయనకు మద్దతుగా సంగారెడ్డి నుండి రాష్ట్రపతి కి ఓట్ కార్డు లు పంపిస్తున్నాను

సంగారెడ్డి తెలంగాణ మంజీరా న్యూస్..

ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంగారెడ్డిలో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. 'సేవ్ అవర్ ఓట్స్' పేరుతో ప్రత్యేకంగా రూపొందించిన బ్యాలెట్ బాక్స్ ద్వారా ప్రజలు తమ సంఘీభావాన్ని తెలియజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తమ పేర్లు, పోలింగ్ బూత్ నంబర్లు రాసి, తమ ఓట్లను కాపాడాలని రాహుల్ గాంధీకి విజ్ఞప్తి చేస్తూ సందేశాలను బ్యాలెట్ బాక్స్‌లో వేశారు. ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించేందుకు రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి తాము అండగా ఉన్నామని ఈ సందేశాల ద్వారా తెలియజేశారు. ఓటు హక్కు పరిరక్షణ అనేది కేవలం రాజకీయ నాయకులకు సంబంధించిన అంశం కాదని, ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కులకు సంబంధించిన విషయమని ఈ కార్యక్రమం ద్వారా జగ్గారెడ్డి చాటిచెప్పే ప్రయత్నం చేశారు. ప్రజల నుంచి నేరుగా సందేశాలను సేకరించడం ద్వారా ఓటు హక్కుల పరిరక్షణకు క్షేత్రస్థాయిలో మద్దతును కూడగట్టడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.

ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ "ఓటు హక్కు పౌరుడి గొంతుక. ఆ ఓటును కాపాడుకోవడం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడంతో సమానం. సంగారెడ్డి ప్రజలు ఈ కార్యక్రమం ద్వారా రాహుల్ గాంధీకి బలమైన సందేశాన్ని పంపించారు. ఓటు హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న పోరాటంలో తామంతా భాగస్వాములమని చాటిచెప్పారు. ఇది ఒక్క నాయకుడి పోరాటం కాదు.. ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కును కాపాడుకునేందుకు సాగుతున్న సమష్టి పోరాటం." ఈ వినూత్న కార్యక్రమం ద్వారా రాహుల్ గాంధీ ఓటు హక్కుల పరిరక్షణ పోరాటానికి ప్రజల మద్దతును తెలియజేయడంతో పాటు, ప్రతి అర్హుడైన ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాల్సిన అవసరాన్ని జగ్గారెడ్డి గుర్తు చేశారు.తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో 73 లక్షల ఓట్లను తొలగించారని, 92 లక్షల మంది ఓటర్లకు నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. ఓట్ల చోరీ కారణంగానే బీజేపీ ఎంపీలు గెలుస్తున్నారని, వారి మద్దతుతో మోడీ ప్రధాని అవుతున్నారని విమర్శించారు. ఇదే పద్ధతిలో నాలుగోసారి ప్రధాని అయ్యేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మోడీ, జ్ఞానేశ్ కుమార్ కలిసి ప్రజల ఓట్లను చోరీ చేస్తున్నారని జగ్గారెడ్డి ఆరోపించారు. కొన్ని రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చేందుకు ఓట్లను దొంగిలించే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. దేశ పౌరుల హక్కులను, ముఖ్యంగా ఓటు హక్కును పరిరక్షించేందుకు రాహుల్ గాంధీ పోరాడుతున్నారని పేర్కొన్నారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం ఆపబోనని రాహుల్ గాంధీ ప్రకటించారని జగ్గారెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీ తన కుటుంబ సభ్యులతో కలిసి ఢిల్లీ వీధుల్లో ఆందోళనలు చేస్తున్నారని, ఓటు హక్కు పరిరక్షణ అంశంపై రాష్ట్రపతిని కలవనున్నారని చెప్పారు. ఆయన పోరాటానికి సంఘీభావంగా సంగారెడ్డిలో నిరసన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. "జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి.. ప్రజల ఓటు హక్కును కాపాడాలి" అని డిమాండ్ చేశారు.

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్..

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు సంగారెడ్డిలోని సబిత దివ్యాంగుల పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, దాని ప్రాముఖ్యత మరియు మానసిక ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీమతి బి. సౌజన్య గారు మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి జీవితంలో మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనదని, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా సమానంగా కాపాడుకోవాలని తెలిపారు. మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనా విధానం వ్యక్తి అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు తమ ఆరోగ్యం, భావోద్వేగాలు మరియు వ్యక్తిగత అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఒత్తిడి, భయం, ఆందోళన లేదా నిరాశ వంటి సమస్యలు ఎదురైనప్పుడు వాటిని మనసులోనే దాచుకోకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నిపుణులతో మాట్లాడాలని తెలిపారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ, అవసరమైన సమయంలో తగిన సహాయం పొందడం బలహీనత కాదని, అది మంచి నిర్ణయమని వివరించారు. ముఖ్యంగా దివ్యాంగ విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆమె సూచించారు. ప్రతి విద్యార్థికి సమాన గౌరవం, అవకాశాలు, ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని పేర్కొన్నారు. దివ్యాంగుల పట్ల వివక్ష చూపకుండా, వారిని గౌరవిస్తూ, విద్యా మరియు సామాజిక రంగాల్లో వారు అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. మానసిక ఆరోగ్య సమస్యలపై సమాజంలో ఉన్న అపోహలు, వివక్ష తొలగించాల్సిన అవసరం ఉందని, మానసిక సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు ప్రేమ, ఆదరణ, సహకారం అందించాలని సూచించారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు స్నేహితులు విద్యార్థుల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనించి, వారికి అవసరమైన మద్దతు అందించడం ద్వారా వారి మానసిక శ్రేయస్సును మెరుగుపరచవచ్చని వివరించారు. అలాగే, విద్యార్థులు ప్రతిరోజూ ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరచుకోవాలని, తగినంత నిద్ర, సమతుల్య ఆహారం, శారీరక వ్యాయామం, సానుకూల ఆలోచనలు మరియు స్నేహపూర్వక వాతావరణం మానసిక ఆరోగ్యానికి దోహద పడతాయని తెలిపారు. ఇతరులతో తమ సమస్యలను పంచుకోవడం, అవసరమైనప్పుడు సహాయం కోరడం, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడం అలవరచుకోవాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ప్రజలకు న్యాయ అవగాహన కల్పించడంతో పాటు, సమాజంలోని బలహీన వర్గాలు, దివ్యాంగులు మరియు అర్హులైన వ్యక్తులకు న్యాయ సహాయం అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికీ న్యాయం, సమానత్వం మరియు గౌరవ ప్రదమైన జీవితం అందించడంలో న్యాయ సేవాధికార సంస్థ తన వంతు పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బందిలో మానసిక ఆరోగ్య పరిరక్షణ, పరస్పర సహకారం, దివ్యాంగుల హక్కులు మరియు సమానత్వంపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.